క్లుప్తంగా

ఆర్టీఐ బోర్డులను ఏర్పాటు చేయాలి



ఎల్లారెడ్డి: ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి సభ్యులు మంగళవారం ఆర్డీవో శ్రీనుకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు ఇంతియాజ్, లింగమయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీబీపేట: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు తోట నర్సింలుతో పాటు పలువురు నాయకులు మంగళవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి



ఎల్లారెడ్డిరూరల్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరిస్తే వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేలు పింఛన్ ఇస్తామని పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మీసాన్‌పల్లి, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో ఆయన ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింలు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



లింగంపేట: తమకు జీవనాధారమైన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గాంధీనగర్ వాసులు మంగళవారం తహసీల్దార్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. లింగంపేట మండలం లింగంపల్లి శివారులోని గాంధీనగర్‌కు చెందిన భూమి లేని 20 మంది నిరుపేద రైతులు 2008 నుంచి సర్వే నంబర్ 326లో 50 ఎకరాలు భూమిని సాగుచేస్తున్నారు. ప్రస్తుతం అటవీ, రెవిన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వెంట సీపీఎం నాయకులు, రైతులు భాస్కర్, రమేశ్, పద్మ, సావిత్రి, లింగవ్వ, లక్ష్మి, రాజవ్వ, రాధ, బాబు, రాజయ్య తదితరులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషింగ్ పనులు



బిచ్కుంద: మండలంలోని గోపన్‌పల్లి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న స్టోన్ క్రషింగ్ నిర్వహణను మూసివేయాలని ఆ గ్రామానికి చెందిన పలువురు మంగళవారం తహసీల్దార్ భరత్, ఎస్సై శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అక్కడ బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న కారణంగా ఇళ్లకు పగుళ్లు ఏర్పడటంతో పాటు వ్యవసాయ బోర్లు మట్టితో మూసుకు పోతున్నాయని పేర్కొన్నారు.

పాత పెన్షన్ సాధన కోసం రథయాత్ర



కామారెడ్డి టౌన్: పాతన పెన్షన్ సాధన కోసం 16న రాష్ట్రంలో ప్రారంభించనున్న సంకల్ప రథయాత్రను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి కోరారు. మంగళవారం దేవునిపల్లి పాఠశాలలో రథయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగులు పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవునిపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గంగా కిషన్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల భాస్కర్‌రెడ్డి, కోశాధికారి చింతల లింగం, ఉపాధ్యక్షుడు బాల్‌సింగ్, మోహన్, రాష్ట్ర బాధ్యులు విజయవర్ధన్, సురేష్, ప్రవీణ్, శ్రీశైలం, పటేల్ అనిల్, దామోదర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే బస్టాండ్.. వసతులు నిల్

- మురికి కూపంగా ఆర్టీసీ బస్టాండ్
- శిథిలావస్థలో మూత్ర శాలలు
- దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు



బస్టాండ్ స్థలంలో పేరుకుపోయిన చెత్త



బిచ్కుంద బస్టాండ్‌లో నిల్వ ఉన్న మురికి నీరు

బిచ్కుంద: ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లతో ప్రతి నెలా లక్షలాది రూపాయలు ఆదాయం వస్తోంది. బస్టాండ్‌లో 35 స్టాళ్లు ఉన్నాయి. ఒక్కో దుకాణానికి రూ. 3 వేల నుంచి రూ.18 వేల వరకు అద్దె వసూలు చేస్తున్నా అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి ఖర్చు చేయడం లేదు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. బిచ్కుంద ఆర్టీసీ బస్టాండ్ మురికి కూపంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మూత్రశాలలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో మురికి నీరు అంతా బస్టాండ్ ఆవరణలోనే ఆగుతున్నాయి. శుభ్రత పాటించకపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధం వెదజల్లుతోంది. బస్సు కోసం బస్టాండ్‌లో వేచి ఉండేందుకు కనీసం బెంచీలు లేవు, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి పూట చీకటి మయంగా మారుతోంది. మూత్రశాలల్లో కనీసం నీళ్ల కూడా లేకపోవడంతో మహిళ కండక్టర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డంపింగ్ యార్డుగా మారిన బస్టాండ్ ఆవరణం

బిచ్కుంద బస్టాండ్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో దుకాణదారులు, హోటళ్ల నిర్వాహకులు చెత్తను వేస్తుండటంతో బస్టాండ్ ఆవరణం డంపింగ్ యార్డులా తలపిస్తుంది. ఈ ప్రాంతంలో చెత్త వేయకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. సమస్యను బాన్సువాడ ఆర్టీసీ డీఎం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆరోపిస్తున్నారు.

దుర్వాసన భరించలేకున్నాం



బస్టాండ్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్న వ్యర్థ పదార్థాల వల్ల వచ్చే దుర్వాసనతో భరించలేకున్నాం. ప్రయాణికులు ఒక్కోసారి దుర్వాసనకు వాంతులు చేసుకుంటున్నారు. మూత్ర శాలలు లేకపోయినా పట్టించుకోకపోవడం శోచనీయం. – గంగాధర్, ప్రయాణికుడు

మన్యంవీరుడు అల్లూరికి నివాళి



అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తిర్మన్‌పల్లి గ్రామస్తులు

సదాశివనగర్: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానికులు మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి పేరు వింటే తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ముదుపు బాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ భైరవ రెడ్డి, వీడీసీ చైర్మన్ శంకర్, సాయిలు, నర్సారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, లింగం, వీరేశం, శివశెట్టి రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీవో శ్రీనివాస్

నాగిరెడ్డిపేట: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని పల్లెబోగుడ తండా పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి వార్డులో పారిశుధ్య పనులను చేపట్టాలని సూచించారు. అనంతరం చీ నూర్ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయనవెంట సర్పంచ్ బద్దీబాయి, పంచాయతీ కార్యదర్శులు సునంద, సరేందర్ ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఈ-పంచాయత్ కంప్యూటర్ ఆపరేటర్లు

బాన్సువాడ: ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ-పంచాయత్ కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ 8 ఏళ్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నా కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. ప్రసూతి సెలవులు, పీఎఫ్ అమలు చేయాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు అనిల్, రాజు, మోచీ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య చికిత్సలు

కామారెడ్డి రూరల్: మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో మంగళవారం మండల పశువైద్యాధికారి రవి కిరణ్ ఆధ్వర్యంలో 146 పశువులకు వివిధ రకాల వైద్య చికిత్సలు నిర్వహించారు. సర్పంచ్ జ్ఞానేశ్వర్, పశువైద్య సిబ్బంది సాయి రెడ్డి, ప్రవీణ్, గోపాలమిత్రలు శ్రీనివాస్, బాబా గౌడ్, పాలకేంద్రం అధ్యక్షుడు సాయిలు పాల్గొన్నారు.



పశువులకు చికిత్స చేస్తున్న పశు వైద్య సిబ్బంది

స్థలం కేటాయించాలని వినతి



కామారెడ్డి రూరల్: ఫొటో, వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ కోసం కామారెడ్డిలో స్థలం కేటాయించాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఆసం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎంకె ముజీబ‌ుద్దీన్, ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరాల సురేష్, భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభు, పట్టణ అధ్యక్షుడు రాజు, కోశాధికారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



కామారెడ్డిలో కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్



భిక్కనూరు కురుమ చైతన్య సమితి ఆధ్వర్యంలో..

కామారెడ్డి క్రైం/సాక్షి నెట్‌వర్క్: పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎంకే ముజీబొద్దీన్, కురుమ యువ చైతన్య సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కామారెడ్డి టీఎన్‌జీవోస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాల వెంకట్‌రెడ్డి, బి.సాయిలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, లింగాపూర్‌లో చాకలి సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య, అంబేడ్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లయ్య, కురుమ సంఘం నాయకులు, భిక్కనూరు, పెద్దమల్లారెడ్డి గ్రామాల్లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో, తాడ్వాయి, టేక్రియాల్, కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



టీఎన్‌జీవోస్ నాయకుల ఆధ్వర్యంలో..



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద..



టేక్రియాల్‌లో..

దరఖాస్తుల పరిశీలన

కామారెడ్డి రూరల్: బీసీ కులవృత్తుదారులు ఆర్థిక సహాయం కోసం చేసుకున్న దరఖాస్తులను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంటింట తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సబిత్‌రెడ్డి ఉన్నారు.

పట్టాలు ఇచ్చి అడ్డుకోవడం తగదు

లింగంపేట: మండలంలోని శెట్పల్లిసంగారెడ్డిలోని పోడు భూముల్లో దశాబ్దాలుగా పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చినా అందులోకి వెళ్లకుండా అటవీ సిబ్బంది అడ్డుకోవడం తగదని పలువురు సభ్యులు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఎంపీపీ గరీబున్నీసాబేగం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందేలా చూడాలని పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. యాసంగిలో వడగళ్ల వాన కారణంగా 1,604 మంది రైతులకు చెందిన 3,371 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. సొసైటీల్లో సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలోని 27 పాఠశాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. మహిళా సంఘ సభ్యులకు చేపల పెంపకానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వనున్నట్లు ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో లింగంపేట మండలాన్ని చేపల పెంపకం కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గరీబున్నీసా బేగం

గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి: మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ నీరు పలు గ్రామాల్లోని వాటర్ ట్యాంకుల్లోకి పంపింగ్ చేయకపోవడంతో తాగునీటి కష్టాలు ఎదురౌతున్నాయని రుద్రారం, మల్లయ్యపల్లి గ్రామాల సర్పంచులు అధికారులకు విన్నవించారు. మౌళాన్‌ఖేడ్‌లో అంగన్‌వాడి భవనం నిర్మించి ఐదేళ్లు కావచ్చిన ఇంతవరకు దానిని స్వాధీనం చేసుకుని ప్రారంభించక పోవడం ఏమిటని కళ్యాణి ఎంపీటీసీ శ్రీధర్‌గౌడ్ ప్రశ్నించారు. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు కావాలని ఏఈని సర్పంచులు కోరగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో నారాయణ, జెడ్పీటీసీ ఉషా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

పౌష్టికాహారం పంపిణీ చేయాలి

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని దామరంచ అంగన్‌వాడి కేంద్రాన్ని సూపర్ వైజర్ సుమలత మంగళవారం తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించి అందరికీ అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

పిట్లం: బాలింతలు, గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ కాశీరాం పేర్కొన్నారు. మంగళవారం ఆయన అన్నారం గ్రామం ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. అంగన్‌వాడి టీచర్ అనురాధ పిల్లల బరువు, ఎత్తును పరిశీలించారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సూపర్ వైజర్ సుమలత

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



పిట్లంలో లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు



సదాశివనగర్‌లో..

పిట్లం: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పలువురి లబ్ధిదారులకు జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శఫ్ధంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల కేంద్రానికి చెందిన మంగలి నర్సవ్వకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ తదితరులు పంపిణీ చేశారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



బీబీపేటలో సమావేశమైన బీజేపీ నాయకులు



రాజంపేటలో బైక్ ర్యాలీ..

బీబీపేట/రాజంపేట /మాచారెడ్డి /దోమకొండ: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా రాజంపేట, దోమకొండలో కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాచారెడ్డిలో తమిళనాడుకు చెందిన ఆ పార్టీ ఇన్‌చార్జి గుణనిధి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయా మండలాల్లోని ప్రధాన వీధుల్లో బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

ఆధ్యాత్మికం

■ వర్షం కోసం ఆలయాల్లో జలాభిషేకం



పిట్లం: వర్షం కోసం మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన వారు మంగళవారం భజన చేస్తూ ర్యాలీగా సమీపంలో ఉన్న 11 గ్రామాల హనుమాన్ ఆలయాలకు వెళ్లి జలాభిషేకం చేశారు. వర్షాలు పడి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని కోరుకున్నారు.

పెద్దకొడప్‌గల్: వర్షం కోసం పాపనేశ్వర ఆలయంలో రైతులు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

■ 9న మహంకాళి అమ్మవారికి బోనాలు



దోమకొండ: మండల కేంద్రంలోని మహంకాళి అమ్మవారికి 9న నిర్వహించనున్న బోనాల కార్యక్రమానికి హాజరు కావాలని ప్రభుత్వ విప గంప గోవర్ధన్‌కు మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేంకుమార్, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధుసూధన్‌రావ్, ఆలయకమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

■ వైభవంగా సిందూర పూజలు

రామారెడ్డి: ఇసన్నపల్లి కాలభైరవుడి ఆలయంలో భక్తులు వైభవంగా సిందూర పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభుగుప్తా, అర్చకులు శ్రీనివాసశర్మ, వంశీకృష్ణశర్మ పాల్గొన్నారు.

■ వైభవంగా బోనాల పండగ

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో వైభవంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు.

సంక్షిప్తం

డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

కామారెడ్డి క్రైం: మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో కామారెడ్డి కోర్టు ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది. గత నెల 19న దేవునిపల్లి పోలీసులు వాహనాల తనిఖీలో డగా మెదక్ జిల్లా నార్సింగికి చెందిన వెంకటేష్, దమ్మన్నపేటకు చెందిన స్వామి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. మంగళవారం కోర్టుకు హాజరుపరచగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడి నియామకం

బీబీపేట: బీఆర్‌ఎస్ మండల యువజన అధ్యక్షుడిగా చాట్ల రజినీకాంత్‌ను నియమించారు. ఆయనకు మంగళవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ నియామక పత్రం అందజేశారు.

విజ్ఞానయాత్రకు సొసైటీ సభ్యులు

నిజాంసాగర్: ఏపీలో సహకార సంఘాల పనితీరును పరిశీలించేందుకు గున్కుల్ సొసైటీ పాలకవర్గం సభ్యులు విహార, విజ్ఞాన యాత్రకు చైర్మన్ వాజిద్ అలీ, వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, సీఈవో రాములుసేట్ బయలుదేరి వెళ్లారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

నిజాంసాగర్: కొమలంచ గ్రామంలో ఆదివాసి నాయక్‌పోడ్ కుల సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ భూమిపూజ చేశారు. సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, ఉప సర్పంచ్ కుర్మ సంతోష్, నాయక్‌పోడ్ కులస్తులు శంకర్, గంగారాం, సాయిలు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

భిక్కనూరు: మండలంలోని శ్రీసిద్ధరామేశ్వరనగర్ గ్రామ శివారులోని రోడ్డు పక్కనున్న చెత్తను పంచాయతీ సిబ్బంది తొలగించారు. కార్యదర్శి సౌజన్య దగ్గరుండి మురికి కాలువలను శుభ్రం చేయించారు.

71వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాల నుంచి కాపాడాలని కోరుతూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి 71వ రోజుకు చేరుకున్నాయి.

భూమి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మద్నూర్: ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జి నాగేష్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి.

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

రాజంపేట: మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో పంచాయతీ భవనం నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ పచ్చంటి సత్తయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్ సొసైటీలో అక్కంపల్లి గ్రామానికి చెందిన కిష్టవ్వకు రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ బాబు రావు, సీఈవో జైపాల్‌రెడ్డి తదితరులు అందజేశారు. ఆమె భర్త బీరయ్య ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.

మొబైల్ ఫోన్ అందజేత

తాడ్వాయి: పోగొట్టుకున్న మొబైల్‌ను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా గంబీరావుపేట్ మండలంలోని దేశాయిపేట్‌లో ఉన్నట్లు గుర్తించి ఫోన్‌ను రమేష్‌కు అందజేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.